విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 13 అక్టోబరు 2025 — 8 పేజీలు

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. చిత్తూరు పాత పోలీస్ కార్యాలయంలో సోమవారం 10.30 గంటల నుంచి ప్రజల వద్ద నుంచి ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

దామినేడులో

భారీ కార్డన్ సెర్చ్

17 బైకులు, 13 ఆటోలు, ఒక కారు స్వాధీనం, నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి నగర పరిధిలోని దామినేడు ఇందిరమ్మ ఇళ్లలో ఆదివారం తెల్లవారుజామున తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 4.30 గంటల నుంచి 8 గంటల వరకు జరిగిన ఈ ఆపరేషన్‌లో ప్రతి ఇంటిని, అద్దె గదులను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బయట ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులు ఎక్కువగా ఉంటుండటంతో, నేరాలు జరిగే అవకాశం ఉందని, అనుమానాస్పదంగా కనిపించే వారిపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పోలీసులు సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ ప్రసాద్ ల ఆదేశాల మేరకు దామినేడు ఇందిరమ్మ గృహాలలో ఈ కార్డన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. తనిఖీల్లో రికార్డులు లేకుండా ఉన్న 17 ద్విచక్ర వాహనాలు, 13 ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వాహనాలను స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. ఇటీవలి చోరీల ఘటనల నేపథ్యంలో ఈ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. మత్తు పదార్థాలు, నిషేధిత వస్తువుల కోసం ఇంటింటా సోదాలు జరిపారు. ఈ సందర్భంగా పెండింగ్ వారెంట్ ఉన్న ఎన్‌బిడబ్ల్యూ నిందితుడు కె. గణేష్ ఏ జోసెఫ్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దామినేడు ప్రాంత ప్రజలు పోలీసుల చర్యకు సానుకూలంగా స్పందిం చారు. ఇలాంటి తనిఖీలు తరచుగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అరుణ, జగన్నాథం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1100 సేవలను సద్వినియోగం చేసుకోండి

జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ ప్రజలు తమ అర్జీలు పరిష్కారం కాలేదని భావించినపుడు లేదా ఫిర్యాదులపై తాజా సమాచారం తెలుసుకోవాలనుకున్నపుడు 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. అలాగే, meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో కూడా ఆన్‌లైన్‌లో అర్జీలు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ సేవలను వినియోగించి తమ సమస్యలకు త్వరిత పరిష్కారం పొందాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. అదే విధంగా, ఈ నెల 13వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరుపతి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసేల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధారాలతో సమర్పించాలన్నారు. గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులు తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైన వెంటనే అర్జీదారుల మొబైల్ ఫోన్‌కి సందేశం వస్తుందని, ఎండార్స్‌మెంట్ కాపీలు వాట్సాప్ ద్వారా లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపిస్తున్నామని ఆయన వివరించారు. అర్జీలు సమర్పించే సమయంలో వివరాలను సక్రమంగా పూరించాలని, పునరావృత అర్జీదారులు పాత రసీదులను తప్పక తీసుకురావాలని ఆ ప్రకటనలో సూచించారు.



శ్రీ శాఖమూరి సుబ్రహ్మణ్యం నాయుడు గారు
Ex. VRO,
Ex.సర్పంచ్,
Ex. సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్
రామసముద్రం గ్రామం, పుత్తూరు (మం)
తిరుపతి జిల్లా

అంత్యక్రియలు

ఏ బాధ్యతలో ఉన్నా... ఆ బాధ్యతని
త్రికరణ శుద్ధితో నిర్వహించి అందరి
అభిమానాన్ని చూరగొన్న మనస్సున్న
మంచి మనిషి, మా ఇంటి దైవం
శ్రీ శాఖమూరి సుబ్రహ్మణ్యం నాయుడు గారు
తేది:12-10-2025 ఆదివారం సాయంత్రం
7 గంటలకు దైవసన్నిధికి చేరారని
తెలుపుటకు చింతిస్తున్నాము.

అంత్యక్రియలు

తేది: 13-10-2025 సోమవారం
మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతి జిల్లా,
పుత్తూరు (మం), రామసముద్రం గ్రామంలోని
మా స్వగృహము నుండి బయలుదేరును.
కావున తెలియజేయడమైనది.

ఇట్లు: కుటుంబసభ్యులు
సెల్ నెం.8686 661282
70138 12696

ఆకట్టుకున్న దుర్యోధన వధ నాటకం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం తవనంపల్లి మండలం తవణంపల్లి మండలం ముట్టుకూరు గ్రామంలో పదిరోజులుగా జరిగిన మహాభారతం యజ్ఞం సందర్భంగా ఈరోజు చివర రోజైన సందున గ్రామంలో ద్రౌపది సమేత ధర్మరాజుల వారి ఆలయంలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం ఆఖరి ఘట్టం దుర్యోధన వధ కార్యక్రమం అత్యంత వైభవముగా ఘనముగా జరిగినది. మండలములోని చుట్టుపక్కల గ్రామస్తులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దుర్యోధన ప్రతిభ చుట్టూ భీముని పాత్రధారులు తమ పద్యములు పాటలతో దుర్యోధనని ప్రతిమ చుట్టూ తరిమి ప్రజలను ఆనందపరిచారు అనంతరం దుర్యోధని వధించిన తర్వాత ప్రజలు బొమ్మ ప్రతిమ మట్టి కోసం భక్తులు వేగబడ్డారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త జయరామిరెడ్డి గ్రామస్తులు ప్రజలు ముట్టుకూరు యూత్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధిని నిత్య అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం. శ్రీ స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానమునకు విరాళం – 1,01,116/- రూపాయలు, (చెక్కు) దాత మాజీ జడ్పీ చైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్ వారి కుటుంబ సభ్యులు చిత్తూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏ ఈ ఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

వినాయక స్వామివారిని దర్శించుకున్న బాంబే హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజవర్గం ఐరాల మండలం. శ్రీ స్వామివారిని దర్శించుకున్న బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ సేథ్నా, వారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

చంద్రగిరిలోని శ్రీ కోదండరామాలయంలో వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమ య్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. మొదటిరోజు సుప్రభా తంతో స్వామివారిని మేల్కొలిపి, సహస్రనామార్చన నిర్వహిం చారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు చతుష్టార్చన, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం సీతారామ సమేత లక్ష్మణస్వామివారి ఉత్సవమూర్తులను విమాన ప్రదక్షిణగా యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పవిత్ర హోమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ముని హరిబాబు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పాఠశాల

- పెచ్చులూడుతున్న స్లాబ్
- ఆందోళనచెందుతున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణప్రాంత నిరుపేద విద్యార్థులకు విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పాఠశాల ప్రమాదపుటంచున ఉంది. ఎప్పుడు ఏప్రమాదం సంభవిస్తుం దోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పెల్లెటివారి కండ్రిగ

గ్రామ పంచాయతీలోని కృష్ణాపురం గిరిజన కాలనీ లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉంది. పాఠశాలలో విద్యార్థులు భయంభయంగా విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలకు చెందిన రెండు పాత గదులు, శిథిలావస్థకుచేరి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం విద్యార్థులు ఉంటున్న గది స్లాబు పెచ్చులు ఊడుతున్నాయి. దాంతో భయం భయంతో విద్యాబోధన చేయాల్సి వస్తుందని ఉపాధ్యాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై వైఎస్సార్ సీపీ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ప్రసాద్ పాల్ సర్పంచ్ కోటమ్మలు పలుమార్లు అధికారులకు వివరించిన పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికా రులు స్పందించి శిథిలావస్థలో ఉన్న ఉన్న పాఠశాల లను తొలగించి నూతన గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వాలీబాల్ క్రీడాకారులను ప్రారంభించిన పోతుకుంట విజయబాబు

విశాలాంధ్ర-పుత్తూరు: నగిరి నియోజకవర్గ వాలీ బాల్ క్రీడాకారులు సరైన ప్రతిపాధనలతో తన వద్దకు వస్తే నిండ్ర మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు హామీ ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో స్ట్రైక్ వాలీ బాల్ క్లబ్ టోర్నమెంట్ ను ఆయన ప్రారం భించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మండల కేంద్రంలో 11 ఎకరాల స్థలం అందుబాటులో వుందని విజయ్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. దానికి సమాధానంగా ఆయన మాట్లాడుతూ క్రీడా శాఖ మంత్రి, శాప్ చైర్మన్ లను కలిసి స్టేడియం ఏర్పాటుతో పాటు క్రీడాకారుల అభ్యున్నతికి తోడ్పడతానని తెలిపారు. కార్యక్రమంలో నిండ్ర ఎస్ఐ మల్లికార్జున, టోర్నీ నిర్వాహకులు ఎన్. ప్రసాద్ చౌదరి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మన వార్డు పరిశుభ్రత - మన అందరి బాధ్యత

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ 19వ వార్డు నందు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ స్ఫూర్తితో 19 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎం కృష్ణకుమార్ ఆధ్వర్యంలో మన వార్డు పరిశుభ్రత – మన అందరి బాధ్యత అనే ప్రోగ్రాం జరిగినది ఈ కార్యక్రమం నందు 19 వార్డు యువత మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆర్టీసీ కాలనీ నందు రోడ్లకు ఇరువైపులా శుభ్రపరచడం జరిగినది. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా తనే స్వయంగా పాల్గొని కార్యక్రమం నిర్వహిస్తున్నారు వారిని స్ఫూర్తిగా తీసుకొని మేము కూడా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగినది అంతేకాక యువతలో సేవా భావం పెంపొందించడానికి మరియు మన పరిసరాలను మనమే ఎప్పటికప్పుడు శు భ్రపరచుకోవాలని వార్డులోని ప్రజలకు చైతన్యం కలిగించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది నా పిలుపు మేరకు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలకు మహిళలకు మరియు యువతకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేయడం జరిగినది

25న పెద్ద శేష వాహనంపై మలయప్ప స్వామి దర్శనం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమలలో అక్టోబర్ 25వ తేదీన నాగుల చవితి పర్వదినం సందర్భంగా పెద్దశేష వాహనంపై రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్వరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయ దేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు ప్రసాదించాడు.



ఉద్యోగాల్లోకి అడుగుపెడుతున్న టీచర్లకు అభినందనలు

- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

విశాలాంధ్ర-వెంకటగిరి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, ఇచ్చిన హామీకి అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న తొలి కీలక నిర్ణయాల్లో ఒకటిగా మెగా డీఎస్సీ ప్రకటించి, వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలను రేకెత్తించింది. ఈ చర్య పట్ల వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, డీఎస్సీ ద్వారా ఎంపికై రేపటి నుంచే విధుల్లోకి అడుగుపెట్టనున్న వెంకటగిరికి చెందిన అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ తొలి సంతకం-ఉపాధ్యాయ భర్తీపై రామకృష్ణ మాట్లాడుతూ డీఎస్సీపై తొలి సంతకం చేయడం ద్వారా, చంద్రబాబు చిత్తశుద్ధి స్పష్టమైంది. ఇది కేవలం ఉద్యోగ భర్తీ మాత్రమే కాదు.. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న యువత కలల సాకారం. ఈ ప్రభుత్వాన్ని ఏర్పరచిన ప్రజల నమ్మకాన్ని గౌరవించిన విధంగా పనిచేస్తున్నారని ఇది నిదర్శనమన్నారు. విద్యా రంగం రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది అని చెబుతూ ఇప్పుడు నియమితమైన టీచర్లు విద్యార్థుల జీవితాల్లో మార్పును తీసుకురావాలి. నాణ్యమైన విద్యను అందించాలి. సమాజం కోసం ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఈ తరం టీచర్లపై ఉంది. వెంకటగిరి నుండి ఎంపికైన ప్రతి టీచర్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు మంచి ఉపాధ్యాయులు అందించేందుకు ఈ నియామకాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రభుత్వ విధానాలన్నీ యువత అభ్యున్నతికి దోహదపడేలా ఉండబోతున్నాయని అన్నారు. అనంతరం ఈ నియోజకవర్గంలో టీచర్లుగా ఎంపిక కాబడిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎంఈవోలు, ఎఎంసి చైర్మన్, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, చేనేత రాష్ట్ర డైరెక్టర్, రూరల్, సైదాపురం మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, మాధవయ్యపాలెం, సైదాపురం పిఎసిఎస్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

సీఐ తిమ్మయ్య

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మహిళలు ఇంటి నుండి బయటకు వచ్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలని సీఐ తిమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలో వారపుసంత నిర్వహణ ప్రాంతంలో పలు గ్రామాల నుంచి దుకాణాలకు వచ్చిన మహిళతో సీఐ తిమ్మయ్య ప్రత్యేకంగా వారితో గ్రామాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలతో ఆయన మాట్లాడుతూ కుటుంబ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే సమయంలో మహిళలు, బాలికలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిచయమైన వ్యక్తులకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు బంగారు ఆభరణాలపై జాగ్రత్తగా ఉండాలని, చైన్ స్నాచర్లు ద్విచక్ర వాహనాలపై వచ్చి దోచుకెళ్తారని వివరించారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురైనపుడు పోలీసులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎవరైనా ఆకతాయులు మహిళలు, యువతులను వేధిస్తే కఠినచర్యలు తప్పవని అన్నారు. ఆకతాయిలపై నిరంతర నిఘా పెట్టామన్నారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా తెలపాలన్నారు. వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒంటరిగా బయటికి వెళ్లకుండా తెలిసిన వారిని వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. పాఠశాలలకు వెళ్ళే బాలికలు, కాలేజీలకు అమ్మాయిలు ఆగతాయి కుర్రాళ్ళతో చనువు పెంచుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వేధిస్తే వారికి కఠిన చర్యలు తప్పమని వివరించారు.

విజయవాణి స్కూల్ కరస్పాండెంట్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గుంటూరులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్‌స్కూల్స్ అసోసియేషన్ అవార్డు కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన విజయవాణి ఈ-టెక్నో, ఒలంపియాడ్ స్కూల్జికరస్పాండెంట్ రేణిగుంట చంద్రశేఖర్‌రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఉపాధ్యాయరంగంలో చూపిన ప్రతిభ, విద్యారంగ అభివృద్ధికి, సృజనాత్మక బోధన పద్ధతులు, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి చేసిన కృషికి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు తెలిపారు. ఆదివారం పలువురు ఆయనను అభింనదించారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఆ పార్టీ నేత మధుకర్ కు విజయవాడలో ఆదివారం ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితురాలు చాగణం శైలజ శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితురాలుగా తనను నామినేట్ చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ధన్యవాదములు తెలిపారు.

'సూపర్ జిఎస్టీ - సూపర్ సక్సెస్' డోర్ టు డోర్ ప్రచారం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ తొరూ రు పంచాయతీలో 'సూపర్ జిఎస్టీ సూపర్ సక్సెస్' ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు మరియు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య సూచనల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ప్రచార కార్యక్రమా నికి పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షులు అరవ బాలాజీ రూరల్ సెక్రటరీ ఎ.చిన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు మునీంద్ర, అశోక్, ఎస్.గజేంద్ర, చంద్ర కూటమి నాయకులు పాల్గొని గ్రామస్థులతో నేరుగా ప్రచారం చేసి, ప్రజల్లో విస్తృతంగా అవగాహన.కల్పించారు. కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఇంటికి తిరుగుతూ జిఎస్టిలు తగ్గిన విధానం, వస్తువులపై తగ్గిన పన్ను భారం, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలకు వారి శ్రేయస్సుకు సంబంధించిన ప్రభుత్వ అంశాలను వివరించారు. గ్రామస్థులు ఈ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.పుత్తూరు రూరల్ ప్రాంతంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

అమ్మవారి ఆలయానికి గ్రైండర్ విరాళం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి వైజాగ్ కు చెందిన ఓ భక్తుడు రూ.65 వేలు విలువ చేసే స్టాండర్డ్ గ్రైండర్‌ను విరాళంగా అందించారు. ఆలయ ఆవరణలో ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్ ప్రసాద్, సుబ్బరాయుడు, ఆలయ అర్చకులకు 20 లీటర్ల సామర్థ్యం గల గ్రైండర్ దాత ఆలయ అధికారులకు అందజేశారు. ఈ గ్రైండర్ ను ఆలయ ప్రసాదాల తయారీ కోసం వినియోగించాలని దాత కోరారు.

కృష్ణవేణి జై కుమార్‌కి మహిళా శక్తి అవార్డు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల మాజీ ఎంపీపీ కృష్ణవేణి జై కుమార్‌కి వే ఫౌండేషన్ భారతీయ సాంస్కృతిక సంస్థ వారిచే మహిళా శక్తి అవార్డు ఇవ్వడం జరిగినది. ఈ అవార్డును ఆదివారం తిరుపతి మహతి ఆడిటోరియం నందు ఆమెకు బహుకరించడం జరిగినది. ఈ అవార్డును విద్యా రాజకీయాలలో వారు చేసినటువంటి సేవలను గుర్తించి వారికి ఇవ్వడం జరిగిందని వే ఫౌండేషన్ వారు తెలియజేయజేశారు. తమకు ఈ అవార్డు ఇచ్చిన వే ఫౌండేషన్ కార్యనిర్వాహక సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

డాక్టర్ రమణారెడ్డికిపరామర్శ



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణా రెడ్డి తల్లి తల్లి ఇటీవల మరణించారు. ఆదివారం ఆయనను శ్రీకాళహస్తీ శ్వరాలయ పాలక మండలి మాజీ చైర్మన్‌అంజూరు తారక శ్రీనివాసులు పరామర్శించారు. తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, కంఠా ఉదయ్‌కుమార్, బాల గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్‌కు నోటీసులు

- బండరాళ్లపై వేసిన అనధికారిక వెంచర్
- డి.ఎల్.డి.వో కార్యాలయానికి పక్కనే వెలసిన అక్రమ వెంచర్

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలో గత వైసిపి ప్రభుత్వంలో భారీగా అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. మండలంలోని శివనాథపాలెం, రామచంద్రాపురం, కన్నలి, సింగమాల, బసవయ్య పాలెం, తొట్టంబేడు పంచాయతీలలో ప్రభుత్వ భూములను గ్రామ కంతాలుగా మార్పులు చేర్పులు చేసి, ఫ్రీ హెూల్డ్ భూములను సైతం వెంచర్ల ఏర్పాటు చేసి, వ్యవసాయ భూములను ల్యాండ్ కన్వర్షన్ చేయకుండానే అక్రమ వెంచర్లను వేయడం జరిగింది. ఇవన్నీ గత వెఎస్ఆర్సిపి ప్రభుత్వంలో తొట్టంబేడు ఇన్చార్జి తాహసిల్దారుగా టనిచేస్తున్నటువంటి ఎరమ్రరెడ్డి. సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రికార్డులను తారుమారు చేయడం జరిగిందని మండలంలో విమర్శలు ఉన్నాయి. ఇందులో భాగంగా తొట్టంబేడు రెవెన్యూ పరిధిలో గ్రామ లెక్కల దాఖలలో సర్వేనెంబర్ 269/4 నందు బీడీ కాలనీ వద్ద 1.50 ఎకరముల విస్తీర్ణంలో సుచిత్ర గార్డెన్ అను పేరిట అనధికారికంగా వేసిన లే-అవుట్ ను తొలగించవలసిందిగా మండల ఇన్చార్జిఒపిఆర్డి, తొట్టంబేడు పంచాయతీ సెక్రెటరీ భార్గవ్ నోటీసులు అందజేశారు. కొసమెరుపు ఏమిటంటే గత ప్రభుత్వంలో ఈ సుచిత్ర గార్డెన్ ప్రధాన ద్వారము బ్లూ రంగును వేశారు. అయితే కూటమీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రధాన ద్వారాన్ని పసుపు రంగు మార్చడం జరిగింది. పెద్ద పెద్ద బండ రాళ్లు, కొండ గుట్టలు క్వారీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఉన్న ప్రదేశంలో పైన బండరాళ్ళను మాత్రమే తొలగించి ఎర్ర మట్టి గ్రావెల్ తో చదును చేసి పైపైన మెరుగులు వేసి తారు రోడ్లు, అందమైన విద్యుత్ దీపాలు అలంకరించి ఈ సుచిత్ర వెంచర్ ను మెరుగుల దిద్దడం జరిగింది.అయితే ఈ వెంచర్లో ఫ్లాట్ కొన్న వాళ్ళ పరిస్థితి ఏంటి అనేది సందిగ్ధంలో పడింది. కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలాంటి అవినీతికి అక్రమాలకు,తావివ్వకుండా అడ్డుకట్ట వేస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో ఈ తాహసిల్దార్ ఆధ్వర్యంలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోతున్న సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

వసతిగృహాలు తనిఖీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని బాలుర, బాలికల వసతిగృహాలను ఆదివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ తనిఖీ చేశారు. అక్కడ బోజన నాణ్యతను పరిశీలించారు. మెను ప్రకారం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలన్నారు. నాణ్యతలోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థులు రోగాల బారిన పడకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కాసేపుముచ్చటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ సాహితీ సమాఖ్య వారి చే గోవింద్ కు పురస్కారం అవార్డు

విశాలాంధ్ర-కార్వేటి నగరం: తిరుపతిలోనే ఆదివారం నిర్వహించిన రాస్ సంస్థల్లో విశ్వ సాహితీ సమాఖ్య వారి గార్ల పాట సాహితీ పురస్కారము, కథ నవల సాహిత్యంలో విశేష ప్రతిభ కనబరిచిన కథ రచయిత కార్వేటి నగరం మండలం సిడి కండిగ గ్రామానికి చెందిన మురిసెట్టి గోవిందుకు పురస్కార్ అవార్డు అందుకోవడం జరిగింది. గతంలోనూ మూరిశెట్టి గోవిందు కు నాలుగు అవార్డులు ను అందుకోవడం జరిగిందని ఆ గ్రామానికి చెందిన లక్ష్మీపతి రెడ్డి, ఆకుల గోపి పేర్కొన్నారు. దీంతో సిడి కండిగ సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు మూడు శెట్టి గోవిందును అభినందించారు.

నిరుద్యోగ యువతకు ఉపాధికల్పనే ధ్యేయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన తల్లి బృందమ్మ అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆద్విక ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. యువత పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఎంపికైన వారికి బృందమ్మ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఎమ్మెల్యే బొజ్జలసుధీర్‌రెడ్డి కృషితోనియోజకవర్గంలో అనేక పరిశ్రమలు వస్తున్నాయన్నారు. దీంతో యవతకు ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారన్నారు. అదే విధంగా ఉపాధికల్పనకు కూడా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీపట్టణాధ్యక్షులు విజయకుమార్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు వెనక గుట్టు విప్పాలి

- టిడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలం లోని దేవళంపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నిప్పు సోకిన వ్యవహారం గుట్టు విప్పాలని పోలీసులను, టిడిపి రాష్ట్ర అధికారి ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియా తో మాట్లాడుతూ కూటమి పాలనపై బురద చల్లాలని పన్నిన ఈ కుట్రపై అనేక అనుమానాలు ఉన్నాయని చెప్పారు.ఈ వ్యవహారంలో పోలీసులు కొందరు వైసిపి అగ్రనేతలను కాపాడటం కోసం కేసును నీరు కార్చారన్న అనుమానం ఉందని చెప్పారు. తప్పుడు ప్రచారం చేశారని, కులాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేశారని దళిత సర్పంచ్ గోవిందయ్యపై పోలీసులు కేసు పెట్టారని చెప్పారు. మరి అవే ఆరోపణలు చేసిన మాజీ డిప్యూటి సిఎం నారాయణ స్వామిని ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు. మూడవ తేదీ రాత్రి రెండు గంటలకు విగ్రహానికి నిప్పు సోకిందని తెలిపారు. టిడిపి నేతలు సతీష్ నాయుడు, కిషన్ చంద్ విగ్రహానికి నిప్పు పెట్టారని, గోవిందయ్య తప్పుడు ఆరోపణ చేశారని అన్నారు. తరువాత నారాయణ స్వామి కూడా అవే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. నారాయణ స్వామికి ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చారా లేక ఆయనే కుట్ర చేశారా అన్న కోణంలో దర్యాప్తు చేయాలని కోరారు. ఈ కేసులో కొందరు కీలకమైన నేతల కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కొందరు కోవర్ట్ నేతల పాత్ర ఉందని ఆరోపించారు. అయితే పెద్ద చేపల్ని కాపాడేందుకు పోలీసులు కేవలం గోవిందయ్యపై కేసు పెట్టి చేతులు దులుపుకున్నారని చెప్పారు. మూడు రోజులు

దర్యాప్తు చేసి అంబేద్కర్ విగ్రహానికి ఎవరూ నిప్పు పెట్టలేదని పోలీసులు తేల్చారని తెలిపారు.ఒక మహిళ షెడ్డుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని, అక్కడ కాలుతున్న కొబ్బరి కీతులు ఎగిరి పడి అంబేద్కర్ విగ్రహం కాలిందని పోలీసులు కట్టు కథ అల్లారని ప్రజల్లో అనుమానం ఉందని చెప్పారు. అదే నిజమైతే షెడ్డుకు నిప్పు పెట్టిన వారు, వారికి సహకరించిన వారు ఎవరో నిగ్గు తేల్చాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. గోవిందయ్య ఒక్కడే అన్ని పనులు చేశారని భావించడం మూఢత్వం అన్నారు. ఆయనకు సహకరించిన వారు ఎవరో కూడా నిగ్గు తేల్చాలని కోరారు. పోలీసులు ఆరవ తేదీ ఉదయం నగరిలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు. తరువాత హఠాత్తుగా చిత్తూరులో ఎస్పీ మీడియాకు వివరాలు వెల్లడించడం జరిగిందన్నారు. ఈ అంశం కూడా అనుమానానికి దారి తీస్తున్నదని చెప్పారు. ఈ వ్యవహారంలో కొందరు అవకాశవాద నేతలు హస్తం ఉందని ప్రజలు అంటున్నారని చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ చేసి కుట్ర దారులను పట్టు కోవాలని సుధాకర్ రెడ్డి కోరారు.

తక్కువ ధరలకే ఇంటి స్థలాలు అమ్మకాలు

క్రిషియ డెవలపర్స్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ప్రకృతి అందాలతో అటవీ ప్రాంతపు అతి సమీపాన నిమ్మ తోటల మధ్యలో ప్రకృతి అందాలను తలపించే ప్రాంతం సొంత ఇల్లు ఇది ప్రతి ఒక్కరి కల, "ఇదే నా ఇల్లు" అని తన ఇంటిని చూపించాలనే కోరిక ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ప్రతీ మనిషి కనీస అవసరం. మండల కేంద్రంలో ఆదివారం శ్రీకాళహస్తి చెన్నై రహదారి పక్కన నిమ్మ తోటల మధ్య క్రిషియ డెవలపర్స్ ఇంటి స్థలాలు తక్కువ ధరలకే అందిస్తున్నట్లు వారు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చాలా మంది జనానికి నివాసం ఒక స్వప్నంగానే మిగిలిపోతూ ఉంటుంది. మండల ప్రజలు బయట ప్రాంతపు వ్యక్తులు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంటి స్థలాలు కొనుగోలు చేయుటకు మండల కేంద్రము ఎగబడుతున్నారు. ఎంతోమంది సొంత స్థలం కావాలనుకునే వారికి ఈ ప్రాంతంలో అన్ని హంగులతో వసతులతో సిమెంట్ రోడ్డు, విద్యుత్, నీటి సౌకర్యాలతో వాస్తు ప్రకారం క్రిషియ డెవలపర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యజమానులు నిరంజన్ రెడ్డి, మోహన్ రావు మోటార్స్, షణ్ముఖం (చిన్ని) పసందైన విందు ఏర్పాటు చేసి ఇంటి స్థలాలు కొనుగోలు చేసే వారిని ఆకర్షించారు.

ఉచిత రక్త పరీక్షా శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

- సీతాపతి స్వామి

విశాలాంధ్ర-రామకుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన 30 సంవత్సరాలు పైబడిన వారికి సుమారు 48 రకాల రక్త పరీక్షలకు సంబంధించి ఉచితంగా రక్త నమూనా సేకరించి రక్త పరీక్షల ఆధారంగా భవిష్యత్తులో ఎలాంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అనుభవగ్నులైన వైద్య బృందం సలహాలు సూచనలు అందజేయడం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ కమిటీ ఛైర్మన్ సీతాపతి స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం ఆవరణలో మరియు మండల పరిధిలోని విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పూజిత ఆధ్వర్యంలో రక్త పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని శిబిరానికి వచ్చేవారు ఉదయం 7 గంటల నుండి 9 గంటల లోపల పరగడుపున రక్తం పరీక్ష కోసం ఇవ్వాలని ఇందుకు సంబంధించిన వ్యాధి నిర్ధారణలకు ముఖ్యంగా మధుమేహం, లివర్, కిడ్నీ, కొలెస్ట్రాల్ తదితరాలు సంభందించి పూర్తి రక్త పరీక్షలు చేసి ఫలితము ఇవ్వడం జరుగుతుందని అవసరమైన వారు ఈ రక్త పరీక్షా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కమిటీ నాయకులు బద్రినాథ్, రవికుమార్, మురళి, మైనార్టీ నేతలు ఆదిల్ బాషా, చాంద్ భాషా, నిసార్, మంజునాథ్ మరియు హెల్త్ అసిస్టెంట్ బాలు, సంధ్య, పుష్ప, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

35 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- ఆటల పాటలతో సందడి

విశాలాంధ్ర-కార్వేటినగరం: వారంతా ఒకే కళాశాలలో చదువుతున్నారు, చదువు కొత్తవగానే ఎవరికి వారే ఉపాధ్యాయులుగా వెళ్లిపోయారు. ఎవరు ఎక్కడ స్థిరపడ్డారో ఎవరికీ తెలియదు, ఎక్కడ ఒకరు అప్పుడప్పుడు కలుసుకొని మాట్లాడుకునేవారు. ఇతర మిత్రుల గురించి మాకు చెప్పేవారు తప్ప పెద్దగా పరిచయాలు లేనివారుగా మారిపోయారు. ఇంతలో ఒక ఫోన్ కాల్ తమ టిటిసి కళాశాల జ్ఞాపకాలను గుర్తుతెచ్చింది. మనం కలిసి చదువుకున్న డైట్ కళాశాలలో అప్పటి స్నేహితులతో ఒక టైం, 305 ఏళ్ల తర్వాత మళ్ళీ డైట్లో విద్యార్థులుగా

మారిపోయారు. 1990 విద్య సంవత్సరములు డైట్ చేసిన విద్యార్థులు ఆదివారం డైట్ కళాశాలలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

-గురువులకు సన్మానం

అప్పటి డైట్ కళాశాలలో పనిచేసిన అధ్యాపకులు చంద్రయ్య చిట్టిబాబు రంగారెడ్డి సుందరయ్య యోగ నంద నాయుడు కుమార్ డైట్ వైస్ ప్రిన్సిపాల్ దాములకు ఘనంగా శాలువాలు కప్పి మెమోంట్ అందించారు. అనంత మృతి చెందిన గురువులు, కమిటీ చదువుకున్న అకాల మరణం పొందిన మిత్రులను తలుచుకొని మౌనం పాటించారు. కార్యాన్నిర్వాహకులు బి. చెంగల్ రాజు రాబర్ట్ నరేంద్ర భారతి లావణ్య నీలకంఠ మురళి తదితరులు పాల్గొన్నారు.

డిఎస్సి ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతి, అరిగిలవారిపల్లెలో 2025 డిఎస్సీలోఎంపిక అయిన ఉపాధ్యాయులు ఎనిమిది మందిని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అరిగిల రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘణంగా సన్మానించారు. వివరాలు ఇలాఉన్నాయి. ఏపి మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా బి.లిషా నందని గంగాధర్, స్కూల్ అసిస్టెంట్ గా దళవాయి సూర్య లోకనాధం, పిడి(పిఇటి)గా బొజ్జా సుమలత చిరంజీవి,యస్ జిటి (ఉపాధ్యాయులు)గా కె.డిలీప్ కుమార్, దళవాయి సురేంద్ర, ఆవుల కళ్యాణి, అరిగెల బానుప్రకాష్, డి.మహేష్, ఎంపికైన ఎనిమిది మందికి ఘనంగా సత్కరించారు. పనపాకం పంచాయతీలోని పాతపేట గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అరిగెల రామచంద్రయ్య, ఉపాధ్యాయ వృత్తిపై గౌరవంతో, గ్రామంలోని మిగిలిన వారు కూడా ఇలాగా ఉద్యోగాలు సాధించాలని లక్ష్యంతో అరిగిలవారిపల్లె గ్రామంలో ఎంపికైన ఎనిమిది మందికి శాలవాకప్పి, సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటో, స్వీట్ బాక్స్ లను ఆదివారం ఉదయం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే గ్రామంలో ఎనిమిది మంది 2025 డీఎస్సీలో ఉపాధ్యాయ వృత్తిలో ఎంపిక కావడం గ్రామానికే కాదు జిల్లాకే గర్వకారణమని ఆయన అన్నారు. డియస్సీలో ప్రయత్నం చేసి ఆఫ్ మార్కు ఒక మార్కుతో అర్హత సాధించలేని అభ్యర్థులు కూడా ఈగ్రామంతో ఉన్నారంటే అతిశయోక్తి కాదన్నారు. వచ్చే డీఎస్సీలో మిగిలిన వారందరూ కూడా ఉపాధ్యాయులుగా ఎంపిక అవ్వాలని ఆశిస్తున్నానన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించే విధంగా లక్ష్యసాధనలో ముందుకెళ్లాలన్నారు. మీ తల్లిదండ్రుల పడిన కష్టాలను మీరు పడకుండా మంచిగా చదువుకొని ప్రయోజకుల అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఇంతమంది ఉపాధ్యాయులను సన్మానిస్తా ఉంటే తనకు గర్వంగా ఉందని అన్నారు. తాను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులుగా ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పానని అందులో ఎందరో ప్రయోజకులయ్యారన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులందరూ మీ సారథ్యంలో ఎందరో విద్యార్థులను సన్మార్గంలో విద్యను నేర్పి వారు మంచి ప్రయోజకులుగా అయ్యేందుకు మీరు కృషి చేస్తారని ఆశిస్తున్నానన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో ఆవుల క్రిష్ణయ్య(గార్డు) గేనే సుబ్బయ్య, జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్, అరిగెల కృష్ణ, బీమరాజు, స్థానిక ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ కోదండరామాలయంలో వైభవంగా

పవిత్రోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరిలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. మొదటిరోజు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు చతుష్టార్చన, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం సీతారామ సమేత లక్ష్మణస్వామివారి ఉత్సవమూర్తులను విమాన ప్రదక్షిణగా యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పవిత్ర హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ముని హరిబాబు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అక్రమ టపాసుల నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు

తిరుచానూరు సీఐ సునీల్ కుమార్ హెచ్చరిక

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ ప్రజలు టపాసులు కొనుగోళ్లలో తలమునకలై ఉన్నారు. అయితే, అనుమతులు లేకుండా టపాసులను నిల్వ చేయడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ హెచ్చరించారు. అక్రమంగా టపాసులు నిల్వ చేసే లేదా విక్రయించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, తిరుచానూరు పరిధిలో సమగ్ర తనిఖీలు, భద్రతా చర్యలు చేపట్టామని వివరించారు. ప్రజలు పండుగలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే అనుమతులు పొందిన వ్యాపారుల వద్ద నుంచే టపాసులు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. అనుమతులు లేని దుకాణాలు లేదా వ్యాపారులు టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలి కానీ భద్రతను విస్మరించకూడదు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ పండుగ సంబరాల్లో పాల్గొనాలని సీఐ సునీల్ కుమార్ పిలుపునిచ్చారు.

ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇరిగేషన్ శాఖా అధికారులతో శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ధాటికి చెరువు కట్టల సామర్థ్యంపై ఆరా తీశారు. మున్సిపల్ పరిధిలోని నీళ్ళకుంట పాఠశాల ఆవరణలో చేరిన నీటిని వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అత్యవసరంగా చేపట్టాల్సిన చెరువు పనులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ డిఈ చొక్క నాయక్,ఏఈలు లక్ష్మీనారాయణ, దేదీప్య తదితరులు పాల్గొన్నారు.

కృపా లక్ష్మి పుట్టినరోజుకు వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం వృద్ధాశ్రమంలోనే వృద్ధులకు ఆదివారం జీడి నెల్లూరు వైసీపీ ఇంచార్జ్ కృపా లక్ష్మి పుట్టినరోజును పురస్కరించుకొని వైసిపి మండల కన్వీనర్ శేఖర్ రాజు ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో కేకును కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం సర్పంచ్ ధనుంజయ వర్మ, రాష్ట్ర రైతు విభాగ ఉపాధ్యక్షులు ఇవి చందు రాజు, వైసీపీ నాయకులు వెంకటేష్, ధన శేఖర్ యాదవ్, హమీద్, మున్నా, శేషాద్రి, మునికృష్ణ, లోకనాథం నాయుడు, మురళీ కృష్ణారెడ్డి, రఫీ, మోహనమ్మ, విజయ మాంబాపురం మురళి, శ్రీనివాసులు రెడ్డి, పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

కాణిపాకం దేవస్థానం బోర్డు మెంబర్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-పాకాల: కాణిపాకం దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన పద్మలతను పాకాల మొదలియార్ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక పట్టణంలోని పద్మలత నివాసానికి చేరుకున్న మొదలియార్ సంఘం నేతలు పద్మలత, ఆమె భర్త, పాకాల ప్రభుత్వ ఆసుపత్రి మాజీ కమిటీ చైర్మన్ కనకరాజన్ కు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇరువురిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ సంఘం నేతలు శరవణ, దేవ గురునాథన్, కేశవన్, రామలింగం, రమేష్ , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

దేశినేని కనిష్కకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘననివాళి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం కందులవారిపల్లి గ్రామానికి చెందిన దేశినేని కనిష్క గరుడవారధి ఫ్లై వోవర్ పైన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. న్యూ ఢిల్లీ పర్యటన అనంతరం ఈ దుర్ఘటన గురించి తెలియగానే హుటా హుటిన తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కందులవారిపల్లికి చేరుకుని దేశినేని కనిష్కక మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత కుటుంబ సభ్యులను ఓదార్చి కనిష్క పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

కొమ్మినేని వాచవ(బన్నీ)కు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సానుభూతి

చంద్రగిరి మండలం కొటాలకి గ్రామానికి చెందిన కొమ్మినేని వాచవ(బన్నీ) శుక్రవారం గరుడవారధి ఫ్లై వోవర్ పై రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ దుర్ఘటన తెలుసుకున్న తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

భీమినేని చిట్టిబాబుకి సత్కారం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గం పాలసముద్రం మండలం కు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు నాయుడు గోవింద మాలధారణ లో కాలినడకన తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్తున్న నేపధ్యంలో మార్గమధ్యం లో అక్కడక్కడా టిడిపి నాయకులు స్వాగతం పలికి దుశ్శాలువాలతో సత్కరించారు.శనివారం ఉదయం నుంచి కాలినడకన 300 మంది భక్తులతో ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయనకు అడుగడుగునా టిడిపి నాయకులు కలిసి సన్మానించారు.పచ్చికాపల్లంలో టిడిపి తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, చాణిక్య ప్రతాప్, రాజశేఖర్, మోహన్ యాదవ్, సుధాకర్ రెడ్డి, మురళీ రెడ్డి, మోహన్ రెడ్డి, రమణా రెడ్డి, గొల్లపల్లి గురవయ్య తదితరులు స్వాగతం పలికారు. అదే విధంగా ఆదివారం తిరుపతి పరిధి దుర్గసముద్రం సమీపంలో జీడి నెల్లూరు సీనియర్ టిడిపి నాయకులు, ఎస్సి సెల్ అధ్యక్షుడు గుండయ్య, నిధి వారి అనుచరులు ఆయనను కలిసి సత్కారాలు చేశారు.తిరుమల యాత్ర దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు.

ఘనంగా పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రామకుప్పం: మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు బాబురెడ్డి మరియు కో కన్వీనర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆకందగాని పల్లి లోని వైసీపీ కో కన్వీనర్ చంద్రారెడ్డి ఇంటి ఆవరణలో భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కార్యక్రమంలో కోకన్వీనర్ 2 పెనువేలు సింహ, మాజీ ఎంపీపీ సుబ్రమణ్యం, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు బర్కతుల్లా, సర్పంచులు రాజగోపాల్, సికిందర్, మరియు వైసీపీ నాయకులు తన్వీద్ పాషా, నయాజ్, ఏజాస్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మసేవలో చైర్మన్ చిల్లకూరు

విశాలాంధ్ర-చిల్లకూరు: తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని ఆదివారం, నూతనంగా చైర్మన్ పదవీభాధ్యతలు స్వీకరించిన చిల్లకూరు దశరథరామిరెడ్డి పాలకమండలి సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహాణాదికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి తొలి అడుగు

విశాలాంధ్ర-చిల్లకూరు: శ్రీ ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధి లో భాగంగా, నూతన చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి తొలి అడుగుగా ఆలయం వెలుపల ఉన్న పూజా టికెట్లు విక్రయించే కౌంటర్ ను ఆలయం లోపల తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆలయ కార్యనిర్వహాణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ కు సూచించారు. అలాగే ఆలయం చుట్టూ వెలుపల ఇప్పుడు ఉన్న సిసి రహదారికి అనుకొని మరొక రహదారిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న దారి పూర్తిగా భక్తులు అమ్మవారి ప్రదక్షిణలు చేసేందుకు, ఉత్సవాల ఊరేగింపులకు మాత్రమే వినియోగించుకునేందుకు ఉంటుంది అని నూతన సిసి రహదారిపై వాహనాలు తిరిగేందుకు ఉంటుంది అని తెలిపారు. నూతన కమిటీ సభ్యుల సూచనల మేరకు ఈ చర్యలు తీసుకోవాలని చైర్మెన్ దశిరెడ్డి ఇవో నవీన్ కుమార్ కు సూచించారు.

తూర్పు కనుపూరు ఆలయంలో భక్తులరద్ధీ

విశాలాంధ్ర-చిల్లకూరు: తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం భక్తులు పోటెత్తారు. భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి, మొక్కలు చెల్లించుకొని కానుకలు సమర్పించారు. ఆలయ అర్చకులు భక్తులు అందరికీ తీర్థ ప్రసాదాలను అందచేసారు. ఆలయ ఇవో కొమ్మలపూడి నవీన్ కుమార్ తమ సిబ్బంది తో కలసి అన్ని ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

లక్ష్మీనారాయణ..నారాయణ " నీకేనా "ఈ దుర్గతి స్వామి

ఆస్తులున్నాధూప దీప నైవేద్యాలకు కాసులు కరువాయే

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మీనారాయణ ఆలయ నిర్వహణ అధ్వానంగా మారింది. ఆలయ బాగోగులను సంబంధిత గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వణాధికారి పట్టించుకోకపోవడంతో దీపదూప నైవేద్యాలు కూడా కాసులు కరువయ్య పరిస్థితి వస్తుంది. పైగా శ్రీలక్ష్మీనారాయణ ఆలయ ప్రాంగణం పశువులు శాలగా మారడంతో స్థానిక భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీనారాయణ నీకేనా ఈ దుర్గతి స్వామి అంటూ భక్తజనులు వాపోతున్నారు. ఈ ఆలయ ప్రాంగణం పశువులకు నిలయంగా మారడంతో అపరిశుభ్రతతో కంపు కొడుతుంది. ఆలయం పక్కనే ఉన్న కొందరు వారి బర్రెలను ఆలయ ప్రాంగణంలో కట్టేసి పశువుల దాన పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణం పూర్తిగా బర్రెల నిలయంగా మారిన నేపథ్యంలో ఆలయ సందర్శనార్థం వస్తున్న భక్తులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించగానే దుర్వాసన వెదజల్లడంతో భక్తులు ముక్కు మూసుకొని స్వామివారి గర్భగుడిలోకి వెళ్లే పరిస్థితి దాపురించాయి. దీంతోపాటు వర్షం పడితే గర్భగుడికి ముందున్న మండపం ఉరుస్తోంది. ఈ ఆలయంలో శ్రీలక్ష్మినారాయణతో పాటు రాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి, గరుత్మంతుడు, అమ్మవారు తదితర దేవత మూర్తులకు ప్రత్యేకంగా ఉపఆలయాలు ఉన్నాయి. ఇంతటి ప్రాచుర్యం ఉన్న ఈ ఆలయానికి లక్షల రూపాయలు విలువ చేసే మాన్యాలు కూడా లేకపోలేదు. అయితే ఆస్తులున్న అనుభవించలేని పరిస్థితి శ్రీలక్ష్మీ నారాయణ స్వామికి ఏర్పడిందంటే దీన్ని నిర్వహణ ఏ విధంగా ఉందో బోధపడుతోంది. ఆలయ బాగోగులు, నిత్యపూజలు సక్రమంగా నిర్వర్తించడానికి పూర్వీకులు అప్పట్లోనే దాదాపు పది ఎకరాల సాగుభూములను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సత్యవేడులో సర్వే నెంబరు 66లో 1-64 సెంట్లు, 50సి/8సి లో 0-04 సెంట్లు, కొత్తమారికుప్పంలో సర్వే నెంబరు 142 లో 1-16 సెంట్లు,489లో 1-25 సెంట్లు,151లో 5-38 సెంట్లు భూమితో పాటు తమిళనాడు బూదూరులో కూడా సర్వే నెంబరు 181లో 3.30 సెంట్లు భూమి ఉన్నట్టు దేవాదాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. మరి ఇంతటి విలువైన ఆస్తులున్న లక్ష్మీనారాయణ స్వామికి దీప దీప నైవేద్యాలకు కాసులు కరువైనట్టు ఆలయ అర్చకులు వెంకటేశులు ఆందోళన వ్యక్తం చేశారు. పైగా గత మూడేళ్లుగా తనకు అందాల్సిన వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్టు అర్చకులు వాపోతున్నారు. దేవాదాయ శాఖ నిబంధనలు మేరకు ఆలయ భూములను ప్రతి ఏడాది బహిరంగ వేలం నిర్వహించి తద్వారా వస్తున్న ఆదాయాన్ని ఆలయ బాగోగుల కోసం వినియోగించాల్సిన బాధ్యత దేవాదాయశాఖపై ఉందనుటలో సందేహం లేదు. అయితే ఈ ఆలయ మాన్యపు భూములు కూడా సక్రమంగా వేలం నిర్వహిస్తున్నారా లేదా అన్నది బోధ పడడం లేదు. పైగా ఆలయ భూములను గుప్పెట్లో పెట్టుకున్న వారితో సంబంధిత ఎండోమెంట్ అధికారులు కుమ్మక్కు కావడంతో ఈ పరిస్థితి నెలకొంటున్నట్టు విమర్శలు లేకపోలేదు. ప్రస్తుతం ప్రతిరోజు స్వామివారికి దీప ధూప నైవేద్యాలు కోసం స్థానిక దాతలపై ఆధారపడి పరిస్థితి వచ్చిందన్నారు. ఇదిలా ఉండగా శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయానికి వెళ్లడానికి కూడా సరైన దారి సౌకర్యం లేదు. ఈ ఆలయానికి వెళ్లే మార్గంలోని స్థలాన్ని అక్కడ కొందరు ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలు చేయడంతో ఈ పరిస్థితి వచ్చినట్టు ఆరోపణలు ఉన్నాయి. పైగా ఆలయ బాగోగులు వాటి నిర్వహణ, ఆలయ స్థలాలు అక్రమణులకు గురి కాకుండా కాపడాల్సిన బాధ్యత దేవాదాయ శాఖ అధికారులపై ఉంది. అయితే పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా మారుతుంది. ఆలయ స్థలాలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేసిన,ఆలయ భూములను ఆన్లైన్లో మార్చుకున్న,ఆలయాలు శిథిలావస్థకు చేరుకుంటున్న ఇవేవీ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. జిల్లా దేవాదాయ శాఖ అధికారులు వేలకు వేలు వేతనాలు తీసుకుంటూ కుర్చీకే పరిమితం అవుతున్నారే తప్ప, ఏనాడు కూడా దుస్థితికి చేరుకున్న ఇలాంటి ఆలయాలను సందర్శించిన పాపాన పోలేదంటే అతిశయోక్తి కాదు. పైగా ఇక్కడ గ్రూప్ టెంపుల్స్ ఈవోగా పనిచేస్తున్న లతకు ఏకంగా 10 గ్రూప్ టెంపుల్స్ తో పాటు సురుటుపల్లి వంటి ప్రధాన దేవాలయాల నిర్వహణ కూడా అప్పగించడం వల్ల గ్రూప్ టెంపుల్స్ వైపు కన్నెత్తి చూసే సమయం, తీరిక లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా దేవాదాయ శాఖ అధికారులు దీనిపై స్పందించి పశువుల సాలగా మారిన శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్యం తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆలయ భూములను గుర్తించి సక్రమంగా వేలం నిర్వహించడంతోపాటు ఆక్రమణకు గురైన దారి స్థలాన్ని విముక్తి కలిగించి స్వామి వారికి నిత్య పూజలు జరిగేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి :ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి :బైరెడ్డిపల్లి మండలం దేవ దొడ్డి దగ్గర ద్విచక్ర వాహనాన్ని గుద్దుకోవడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు జస్వంత్ అనే వ్యక్తి మృతి చెందాడు ఇంకొక వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి 108 కాల్ చేయగా ఆలస్యం జరుగుతున్నది మృతుడు హైవే పనులకు వచ్చినటువంటి హిందీ వ్యక్తిగా తెలుస్తుంది లారీ అతివేగం వల్ల నన్నే తప్పిదం జరిగి ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది బస్టాప్ లో బస్సు ఆగి ఉండగా ముందు నుండి తీర్థం నుండి వస్తున్న ఇద్దరూ బస్సు ముందు వైపు నుండి రోడ్డుకు అటువైపు రావడానికి వెళ్లగా కుప్పం నుండి వస్తున్న మహారాష్ట్రకు చెందిన 407 గుద్దడంతో అక్కడికక్కడ మృతి చెందాడు.

నేడు విధుల్లోకి కొత్త టీచర్లు

విశాలాంధ్ర-చిత్తూరు: డీఎస్సీ 2005 ద్వారా ఎంపికైన కొత్త టీచర్లు సోమవారం విధుల్లో చేరనున్నారు. ఉమ్మడి జిల్లాలో 1478 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందులో 1408 పోస్టులకు అభ్యర్థులు ఎంపిక కాగా మిగిలిన 70 పోస్టులకు అభ్యర్థులు క్వాలిఫై కాలేకపోయారు. దీంతో ఎంపికైన టీచర్లకు ఇటీవల వారం రోజులు పాటు విద్యాపరంగా పలు అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలలను కేటాయించారు. జిల్లాలో కొత్తగా ఎంపికైన టీచర్లు తమ కేటాయించిన పాఠశాలల్లో సోమవారం విధుల్లో జాయిన్ కావాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కొత్తగా ఎంపికైన టీచర్లందరూ విధులకు హాజరుకానున్నారు. ఈ డీఎస్సీ ద్వారా జిల్లాలో కొంతవరకు టీచర్ పోస్టుల సమస్య తీరనున్నది.

బోయకొండలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్ లందు భక్తులు బారులు తీరారు అందరికీ త్రాగునీరు తీర్థప్రసాదాలు ప్రతి ఒక్కరికి అందేలా ఆలయ ఈవో ఏకాంబరం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు కర్ణాటక భక్తులు అధిక సంఖ్యలో మహిళలు ముడుపులు పూలతో అలంకరించిన ఘటములను అమ్మవారికి సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో వేద పండితులు ప్రధాన అర్చకులు ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి చికిత్సశిబిరం



విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి జడ్ పి హైస్కూల్ నందు చెన్నె శంకర్ నేత్రాలయ మరియు మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిభిరం జరపడమైనది. ఈ చికిత్సా శిభిరం నకు మండలం లోని ప్రజలు 50 మంది హాజరయినారు. కంటి శస్త్ర చికిత్స నకు 25 మంది ఎంపికయినారు. ఇంతకు మునుపు కంటిశస్త్ర చికిత్స చేసుకొన్నవారికి కంటి అద్దాలు అందించినారు. ఈ రోజు కంటి శస్త్ర చికిత్సలకు ఎంపికయిన వారికి చెన్నె శంకర నేత్రాలయ హాస్పిటల్ నందు ఉచిత కంటి శస్త చికిత్సలు చేయడం జరుగుతుంది. వీరందరికి ఉచిత ప్రయాణం ,బోజనం, వసతి, మందులు అందజేయడం జరుగుతుంది. శస్త్ర చికిత్స లకు ఎంపికైన వారికి వారి సహాయకులకు ఆదివారం మధ్యాహ్న భోజనం, తాగునీరు శ్రీనివాస హెూటల్ దిలీప్ వారు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం లో శంకర నేత్రాలయ డా,మురళి క్రిష్ణ,శ్రీనివాసులు, రమణ, గంగాధరం పాల్గొన్నారు.

బాలాజీ రైల్వే డివిజన్ సాధనే లక్ష్యం

విశాలాంధ్ర-తిరుపతి: రైల్వే డివిజన్ ఒక రైల్వే అనుసంధాన వ్యవస్థ, వాణిజ్యం మరియు ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది, తద్వారా ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. బాలాజీ రైల్ డివిజన్ స్థాపన ఈ ప్రాంతానికి కనెక్టివిటీ మరియు ఆర్థిక అభివృద్ధిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రాంత భవిష్యత్ కోసం వ్యూహాత్మక చొరవను సూచిస్తుంది, ఇది మెరుగైన రవాణా మౌలిక సదుపాయాల కోసం సమిష్టి ఆకాంక్షను ప్రతిబింబిస్తుంది. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సంకల్పించినటువంటి ఈ అవగాహనా సదస్సు కు స్థానిక నాయకులు, రైలు వినియోగదారులు మరియు ప్రాంత నివాసితుల నుండి బలమైన మద్దతు లభించింది. కొత్త రైల్వే జోన్ లు మరియు డివిజన్ ల స్థాపన అనేది పరిపాలనా మరియు రాజకీయ పరిగణనలపై ఆధారపడి ఉండే సంక్లిష్టమైన ప్రక్రియ. బాలాజీ రైల్వే డివిజన్ కోసం ఆకాంక్ష బలంగా ఉంది మరియు తిరుపతి జిల్లాకు దీర్ఘకాలిక లక్ష్యాలు మరియు అభివృద్ధి ప్రణాళికలను సూచిస్తుంది. మౌలిక సదుపాయాలు మరియు పర్యాటక రంగంపై దృష్టి సారించడంతో పాటు ఈ ప్రాంతాన్ని ప్రపంచ స్థాయి తీర్థయాత్ర కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నది ఆకాంక్ష. ప్రస్తుతం, తిరుపతి దక్షిణ మధ్య రైల్వే (ఎస్సిఆర్) జోన్లోని గుంతకల్ రైల్వే డివిజన్లో ఏ1 కేటగిరీ స్టేషన్. సంవత్సరానికి 250 కోట్ల ఆదాయంతో తిరుపతిలో రెండవ అత్యధిక ఆదాయాన్ని ఆర్జిస్తోంది.గుంతకల్లు కు 320 కిలోమీటర్ల దూరంలో ఉంది, మరియూ నూతనంగా ఏర్పాటు కాబోతున్న జోనల్ హెడ్క్వార్టర్స్ (విశాఖపట్న కేంద్ర కార్యాలయం) తిరుపతి కి 736 కి మీ దూరం లో ఉంది. తిరుపతి రైల్వే స్టేషన్ అటు ప్రపంచ నాలు మూలాల నుండి భక్తులను ఇంకా పర్యాటకులను ఆకర్షిస్తూ ఆదాయ ఆర్జన లో ముందు ఉన్నప్పటికీ ప్రాంత అభివృద్ధికి దోహదపడడం లేదు. జోనల్ మరియు డివిషనల్ హెడ్క్వార్టర్స్ కు మిక్కిలి దూరం వలన సరియైన తోడ్పాటు కొరవడుతుండడమే కాకుండా అన్య ప్రాంతాల అభివృద్ధి తో పోటీ లో వెనకబడుతోంది. బాలాజీ రైల్వే డివిజన్ ఆలోచన 1990లలో ఉద్భవించింది. 2003లో 9 జోన్లను 16 జోన్లుగా మార్చారు. కానీ, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా, బాలాజీ డివిజన్ దారి మళ్లించబడి గుంటూరు డివిజన్ ఏర్పడింది. ఈ రోజు విజయవాడ డివిజన్ కేంద్రం నుండి గుంటూరు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉంది.

ప్రత్యేక బాలాజీ డివిజన్ ను ఏర్పాటు చేయడం వల్ల తిరుపతి ప్రాంతానికి ఈ క్రింది ప్రయోజనాలు లభిస్తాయి

1.కార్యాచరణ మరియు పరిపాలనా ప్రయోజనాలు: వేగవంతమైన నిర్ణయం తీసుకోవడం, కేంద్రీకృత ప్రాంతీయ నిర్వహణ, తగ్గిన పరిపాలనా భారం

2.ప్రాంతీయ అభివృద్ధి ప్రభావం: స్థానిక ఆర్థిక వృద్ధి, పర్యాటక వృద్ధి, పారిశ్రామిక మద్దతు, పట్టణ విస్తరణ

3.ప్రయాణీకులు మరియు ఉద్యోగుల ప్రయోజనాలు: మెరుగైన ప్రయాణీకుల అనుభవం, కొత్త ఉద్యోగ కల్పన ది 10,000 ప్రత్యక్ష మరియు పరోక్ష, రైల్వే ఉద్యోగుల సంక్షేమం

4.వ్యూహాత్మక మరియు దీర్ఘకాలిక విలువ: సమతుల్య మండల అభివృద్ధి, ఆదాయ వృద్ధి, భవిష్యత్ విస్తరణ ఈ సమావేశానికి తిరుపతి గౌరవ ఐటి నిపుణులు, పోస్టల్ యూనియన్ నాయకులు, ఏపీఎస్ఆర్టిసి ట్రేడ్ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ మర్చంట్ అసోసియేషన్ ప్రొఫెసర్ లు, మరియు భారతీయ రియల్ ఎస్టేట్ డెవలపర్ల సమాఖ్య ప్రతినిధులు, వివిధ ప్రఖ్యాత సంస్థల నుండి ప్రముఖ వ్యక్తులు బాలాజీ డివిజన్ ఆశావహులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడంతో

భవిష్యత్తు లో ఉద్యోగావకాశాలు

: మాజీ ఎమ్మెల్సీ గౌని వారి

విశాలాంధ్ర-రామకుప్పం: ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నం రావడం శుభ పరిణామం మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకొస్తున్నారు. దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థ నిర్మాణానికి వేగవంతంగా పనులు, భూ కేటాయింపు, పవర్ సప్లై ప్రారంభమవుతుందన్నారు. 16 నెలల్లోనే రాష్ట్రానికి 11.20 లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించడంతో 9.5 లక్షల ఉద్యోగాలు లభించాయన్నారు. గూగుల్ సంస్థ రావడంతో యువతకు మార్గదర్శకాలతో ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందుతున్నాయి. నాడు ఐటి రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా నిలిచారో.. నేడు ఏడి డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శకంగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ : నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట జలకన్య బొమ్మ దగ్గర కె.వి.ఆర్ గ్రాండ్ మినీ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరిగింది. ముందుగా కెవిఆర్ గ్రాండ్ మినీ ఫంక్షన్ హాల్ను టిడిపి నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి, మామిడాల మధు, జనసేన సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్, విద్యావేత్త నేతాజీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పొన్నాల అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉండేలా ఈ ఫంక్షన్ హాల్ ను రూపొందించా మన్నారు. 300 మంది సీటింగ్ కలిగిన ఫంక్షన్ హాల్ ఉందని వివాహాది శుభ కార్యాలు జరుపుకునేందుకు అనువుగా ఉందన్నారు.

ప్రతి ఇంటా స్వదేశీ - ఇంటింటా స్వదేశీ పిలుపు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు అక్టోబర్ 12న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "ప్రతి ఇంటా స్వదేశీ – ఇంటింటా స్వదేశీ" పిలుపుతో దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆనందబాబు మాట్లాడుతూ దేశ ఆర్థిక బలాన్ని పెంపొందించేది స్వదేశీ ఆత్మబలం. మన దేశంలో తయారయ్యే వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా రైతు నుండి కార్మికుడి వరకూ అందరికీ ఆదాయం లభిస్తుంది. ప్రతి భారతీయుడు 'ఆత్మనిర్భర్ భారత్' సాధనలో భాగస్వామి కావాలి అని పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం జాతీయ కర్తవ్యం ఓబిసి రాష్ట్ర వర్గ సభ్యుడు ఈ సుధాకర్ మాట్లాడుతూ మన దేశంలో తయారైన వస్తువులను ఉపయోగించడం ద్వారా విదేశీయుల ప్రతినిధ్యాన్ని తగ్గించవచ్చు. స్వదేశీ ఉత్పత్తులు వినియోగించడం దేశభక్తితో సమానమని భావించాలి అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ భారతీయ రైతుల కృషితో తయారయ్యే ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ రంగం బలోపేతమవుతుంది అని పేర్కొన్నారు. మహిళా మోర్చా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో యువత, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి. ప్రధాని మోదీ విజన్ను అమలు చేయడం మన బాధ్యత అని అన్నారు. అలాగే మాట్లాడుతూ స్వదేశీ ఆత్మనిర్భర్ భారత్ కోసం గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఆనందబాబు చివరగా మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు, ఇది ప్రజా ఉద్యమం కావాలి. ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం స్వయం ఆధారంగా అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న వారికి స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు , మహిళా మోర్చా భాగ్యలక్ష్మి, సుధాకర్ మరియు మురళి, ఈశ్వర్ కుమార్, నారాయణ ఆచారి. నటరాజ. ఆనంద రెడ్డి, శరణ కుమార్ మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు ఎర్రజెండా పండుగ..!

పుత్తూరులో సిఐటియు 8 వ జిల్లా మహాసభలు..

కార్మిక ఐక్యత - హక్కుల సాధన : కందారపు మురళి

విశాలాంధ్ర-తిరుపతి: పుత్తూరు పట్టణంలో సోమవారం ఎర్ర జెండా పండుగను కార్మికులు ఘనంగా నిర్వహించనున్నారు. సిఐటియు జిల్లా 8వ మహాసభలు సోమ, మంగళవారాలలో జరగనున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఈ మహాసభల కు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్ కుమార్ లు పాల్గొంటారని తెలిపారు. మహాసభలకు ప్రదర్శన రైల్వే స్టేషన్ నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా ఎవిఎస్ఎస్ కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.. అనంతరం బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలలో జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గాల గురించి చర్చించి ఈ మహాసభ భవిష్యత్ ప్రణాళికను రూపొందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై 28 తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానములలో పనిచేసే కార్మికుల నుంచి అంగన్వాడీ, ఆశాలు, హాకర్స్, ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై సిఐటియు పోరాడుతున్నదన్నారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా కార్మికవర్గం అల్లాడిపోతున్నది. సరళీకరణ విధానాలు, మతం పేరిట సాగిస్తున్న ఉన్మాద రూపాలు కార్మిక వర్గ ఐక్యతకు అవరోధంగా మారాయని, ఈ ధోరణులను ఎదుర్కొని ఆధ్యాత్మిక రంగాలలో సైతం అనూహ్యమైన ఐక్యతను ప్రదర్శిస్తూ, పాలకుల నిర్బంధాన్ని ఎదుర్కొని టిటిడిలో పోరాటాలు జరిగాయని చెప్పారు. పోరాటాల పుట్టినిల్లు సిఐటియు ఆధ్వర్యంలో మూడున్నర సంవత్సరాల పాటు జరిగిన టిటిడి అటవీ కార్మికుల పోరాటం ఓ మైలురాయి అన్నారు. ఏడాదికి పైగా సాగుతున్న శ్రీవారి మెట్టు చిరువ్యాపారుల పోరాటం తాజా ఉదాహరణ అన్నారు. పుత్తూరు పట్టణంలో ఆటో కార్మికులు, బిల్డింగ్ కార్మికులకు ఇళ్ల స్థలాలకై పోరాడి సాధించింది. పవర్లూం కార్మికులకు అండగా నిలబడి కూలిరేట్ల పెంపు, కరెంటు ఛార్జీల తగ్గింపును సాధించిందన్నారు. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు ఆటో, బిల్డింగ్, హమాలీ, ఆసుపత్రులు, యూనివర్సిటీలు వంటి వివిధ రంగాలలో రాజీలేని పోరాటాలు నడుపుతున్నదని చెప్పారు. కోరుతున్నాము. మంగళవారం నూతన కమిటీ ఎన్నిక జరగనుందని తెలిపారు. పుత్తూరులో 8వ మహాసభల సందర్భంగా సోమవారం ప్రారంభసభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 13 గంటల పని విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించటాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. గత 13 ఏళ్లుగా కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించడంలో తీవ్రమైన జాప్యం జరుగిందని, ధరలు పెరుగుతున్నంత వేగంగా కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపడడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించాలన్న ఆత్రుత గానీ, శ్రద్ధ గాని ప్రభుత్వాలకు లేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని, చాలీచాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆఖరుకు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేదని వివరించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను ఒక్క కలం పోటుతో రద్దుచేసి లేబర్ కోడ్ లుగా మార్చి వేసిందని, అదే తీరును రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరించిందని ఈ తప్పుడు విధానాలను అవకాశవాదంతో వైసిపి కూడా సమర్థిస్తున్నదని కందారపు మురళి ఆరోపించారు.

ఎన్టీఆర్ వైద్యసేవల బకాయిలు

వెంటనే విడుదల చేయాలి" సిపిఐ

విశాలాంధ్ర- నెల్లూరు : ఈనెల 10వ తేదీ నుండి ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపి వేయాలని ఆంధ్ర ప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించడంబాధాకరం. పేదల సంజీవని అయిన ఎన్టీఆర్ వైద్య సేవల పథకం ఆగితే పేదలకు సకాలంలో వైద్యం అందక ప్రాణాలు గాల్లో కలిసే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి అత్యవసర విభాగమైన ఆరోగ్య సేవలు ఆగిపోకుండా చూసేందుకు ప్రభుత్వం వెంటనే నిధులు వారికి రావలసిన నిధులను విడుదల చేయాలని,ఎన్టీఆర్ వైద్య సేవా పథకంఆగిపోకుండా చూడాలి. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిధులు విడుదల చేసే వరకు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఎన్.టి.ఆర్వైద్యసేవలు యధాతథంగా కొనసాగించాలని, దీనిపైన ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తక్షణం సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యంతో చర్చలు జరిపి వారికి రావలసిన నిధులను ఏ విధంగా విడుదల చేస్తారో చేయాలని అదేవిధంగా వారితో ఈ పథకాన్ని కొనసాగించే విధంగా కోరుతూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేద ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టకపోతే సామాన్య పేద మధ్యతరగతి ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా ఉంటాయని కనుక తక్షణం ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని నిధులను విడుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లా సమితి కార్యదర్శి అరిగెల సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం విజ్ఞప్తి: ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు నిలిచిపోవడంతో పేద ప్రజల ప్రాణాలతో చెలగాట పడుతుందని ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్కు రావలసినటువంటి నిధులను విడుదల చేయాలని అలాకానిపక్షంలో ప్రైవేట్ ఆస్పత్రులతో చర్చించి వారిని పథకం కొనసాగిచ్చే విధంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి చర్యలు జరపాలని సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు మండలం అక్కంపేట కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై శివ రాకేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో నాయకులు ఫయాజ్, కోదండరామిరెడ్డి, అమీర్ భాషా, వేణుగోపాల్ రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి మహతి ఫౌండేషన్ వారికి జాతీయ అవార్డు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో స్థానికులు ఎన్ఆర్ఐ శ్రీ నాగరాజు స్థాపించినటువంటి మహతి ఫౌండేషన్కు వే ఫౌండేషన్ వారి భారత సాంస్కృతిక సంస్థ వారిచే లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు లభించినది. ఈ అవార్డును ఈ నెల 12వ తారీఖున తిరుపతి మహతి ఆడిటోరియం నందు వారి సోదరి శాంతా గారికి అందజేయడం జరిగినది. పలువురు నియోజకవర్గ నాయకులు, పెద్దలు, ప్రజలు అమెరికాలో ఉన్నటువంటి ఫౌండర్ నాగరాజుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవార్డును వారికి నియోజకవర్గంలో చేస్తున్నటువంటి సాంఘిక సంక్షేమ కార్యక్ర మాలకు గాను ఇవ్వడం జరిగిందని వే ఫౌండేషన్ వారు తెలియజేయడం జరిగినది. ఈ అవార్డు తమకు రావడం ఆనందంగా భావిస్తున్నామని, ఇంకా ఇటువంటి కార్యక్రమాలను ఎక్కువగా చేయడానికి ఈ అవార్డు యొక్క ప్రోత్సాహం ఉపయోగపడుతుందని ఫౌండర్ నాగరాజు తెలియజేశారు.

వినాయ స్వామి వారి సన్నిధిలో జూనియర్ ఎన్టీఆర్ సతీమణి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ స్వామివారిని దర్శించుకున్న సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ సతీమణి నందమూరి ప్రణతి, మరియు సినీ నటుడు నార్నె నితిన్, వారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన సూపరెంటెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

తులసినాథం నాయుడుకు సత్కారం

విశాలాంధ్ర-పలమనేరు: తిరుపతికి చెందిన విశ్వశ్రీ సాహితీ సమాఖ్య వార్షికోత్సవం సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడును ఘనంగా సత్కరించారు. ఆదివారం తిరుపతి రాస్ భవనంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి నందివెలుగు ముక్తేశ్వరరావు, ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు, శతావధాని ఆముదాల మురళి, డాక్టర్ మౌని తులసినాథం నాయుడు సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు.

శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు బెంగళూరుకు చెందిన నాట్యధార నిర్వాహకురాలు కృతిక ఎస్ కుమార్ ఆధ్వర్యంలో కళాకారులు బహురూపి నృత్య ప్రదర్శనలు అందించారు. ప్రదర్శనలు ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పుష్పాంజలి, ఇంద్ర, నరసింహ కౌత్వం, గజవదన, మహాదేవ శివ శంభో, వెంకటరమనే, మాతే మలయాద్, హనుమంత దేవ్, దేవి ఓం హరీ, కజ్జలదలక్ష్మి, ఆదిధనోరంగ, శారదే కారు, శంకర శ్రీగిరి, శ్రీమాన్ నారాయణ, వలచిన తిల్లనా, మంగళం తదితర పాటలకు నృత్యాలు ప్రదర్శించబడ్డాయి. ఈ కళాకారులలో కృతిక ఎస్ కుమార్, పూజిత ఎస్ భట్, నవ్య సుధీంద్ర, నవీన్, గౌతమ్, మానస ఉన్నారు. ప్రదర్శన అనంతరం నాట్యకారణి కృతిక ఎస్.కుమార్ ని దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం శిల్పారామం పరిపాలన అధికారి (ఏవో) బి.సుధాకర్, ఏఈ రాధాకృష్ణ కళాకారులకు ప్రశంసపత్రాలను అందజేశారు.

గుప్త నిధులు తవ్వకాలపై పోలీసుల దాడులు

వైసిపి నాయకులతో సహా ఏడుగురు అరెస్ట్

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని వీరప్పల్లి అడవిలో అర్ధరాత్రి గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుపుతుండగా పోలీసులు మెరుపు దాడి చేసి ఏడు గురిని అరెస్టు చేసిన ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.... వీరప్పల్లి పంచాయతీ కెలవతి గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రబెల్లి శ్రీనివాసులు అతని తమ్ముడు శరవణ గుప్తనిధుల తవ్వకానికి పన్నాగం పండి పుంగునూరు కి చెందిన అంబికా స్వామి తో సంప్రదించి పూజలు జరిగిపి గుప్తనిధుల తవ్వకానికి స్థలాన్ని గుర్తించి వాటికి కావలసిన జెసిబి ని మరియు కొంతమందిని మందిని జమ కూర్చున్నారు. నేపథ్యంలో శనివారం అర్ధరాత్రి గుప్త నిధుల స్థలం వద్ద పూజలు జరుపుతుండగా పోలీసులకు సమాచారం అందడంతో పలమనేరు అర్బన్ సీఐ మురళీమోహన్, గంగవరం రూరల్ సీఐ పురుషోత్తం ఆదేశాల మేరకు ఎస్సై లోకేష్ రెడ్డి మరియు పంజాని పి ఎస్ ఐ మారప్ప దాడులు చేయగా వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి శ్రీనివాసులు మరియు అతని తమ్ముడు శరవణతో పాటు ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ఒక జెసిబి, కారు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు.

ముక్కంటి సేవలో ఐఏఎస్ అధికారులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం ఇద్దరు ఐఏఎస్ అధికారులు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. వీరిలో ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఆనంద్ బర్దన్, ఏపీ పరిపాలన విబాగ ముఖ్య కార్యదర్శి ఎసఎస్ రావత్ ఉన్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి... స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు మోహన్, విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వ రాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన డాకటర్ నాగేశ్వరమ్మ దంప తులు ఆదివారం రూ.51 వేలు విరాళం గా అందజేశారు. ఈ సొమ్ము ఆలయ అధికారులు స్వీకరించి దాతలకు కృతజ్ఞ తలు తెలిపారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తూర్పుకనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం పాలకమండలి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం, తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం పాలకమండలి ప్రమాణస్వీకారం ఆదివారం ముత్యాలమ్మ ఆలయ సన్నిధిలో, ఆలయ కార్యనిర్వహణాదికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఇవో నవీన్ కుమార్ సభ్యులు అందరిచేత ప్రమాణం చేయించారు. సభ్యులుగా చిల్లకూరు దశరధరామిరెడ్డి, అనిమెళ్ళ సుబ్రమణ్యం, వినుకొండ సుబ్రమణ్యం, తూపిలి పద్మమ్మ, దువ్వూరు అనిత, అన్నం మునిశేఖర్ గౌడ్, మేకల కమల, ఒబ్బాయి ఉమామహేశ్వరి, పొక్కలి శ్రీలక్ష్మి మరియు సారంగం రమేష్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం చిల్లకూరు దశరధరామిరెడ్డి ని ఏకగ్రీవంగా ఛైర్మెన్గా ఎన్నుకున్నారు. ఛైర్మెన్ గా పదవీ భాధ్యతలు స్వీకరించిన అనంతరం చిల్లకూరు దశరధరామిరెడ్డి మాట్లాడుతూ ఆలయ ఛైర్మెన్ గా రావడానికి శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు తో పాటు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ మద్దతు, మఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం మరియు పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ సహకారం అని తెలిపారు. శ్రీ ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి సభ్యుల తోడ్పాటు, ఇవో నవీన్ కుమార్, యంయల్ ఏ పాశిం మరియు అందరి ప్రజాప్రతినిధుల సహకారంతో శాయశక్తులా ప్రయత్నిస్తామని ప్రకటించారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పనకు సిబ్బంది తో కలసి ముందుకు పోతామన్నారు. స్థానికులు, సభ్యులు, భక్తులు, అధికారులు మరియు ప్రజాప్రతినిధుల సూచనలు, సలహాలు స్వీకరించి తన పదవీకాలంలో శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.